జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 14 | జూన్ | 2026 ◆ పేజీలు : 5




## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం ప్రాంతీయ కార్యాలయం,ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ విభాగంతో కలిసి ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఫ్రాడ్ కా స్టాప్ అనే సైబర్ మోసాల నివారణ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాకథాన్‌లో

మిగతా 2 లో...



## పల్లెల్లో ప్రైవేట్ విద్యాసంస్థల ...

2 లో..

# మాయాజాలం

- ఫీజుల దోపిడీపై ప్రభుత్వ నిఘా, కఠిన చర్యలు
- రెక్కల కష్టాన్ని నమ్ముకున్న తల్లిదండ్రులకు కార్పొరేట్ 'కలల' మోసం

గ్రామీణ ప్రాంతాల్లో రెక్కాడితే గాని డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబాల అమాయకత్వాన్ని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టుబడిగా మార్చుకుంటున్నాయి. పల్లెటూర్లలో ప్రభుత్వ బడుల్లో, కాలేజీల్లో చక్కగా చదువుకుంటూ, మంచి ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని విద్యా వ్యాపారులు మాయాజాలానికి తెరలేపారు. పట్టణాల్లో ఉండే రంగురంగుల ఎత్తైన బిల్డింగుల ఫొటోలు, ఏసీ రూములు, హైటెక్ వసతుల గ్రాఫిక్స్ చూపించి,పల్లెల్లో ఉండే తల్లిదండ్రులకు లేనిపోని అబద్ధపు వాగ్దానాలు చేస్తున్నారు. మీ పిల్లలు ఇక్కడ చదివితే ఐఏఎస్ అయిపోతారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చేస్తుంది" అంటూ మాయమాటలతో బ్రెయిన్ వాష్ చేస్తున్నారు.

● ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు
- ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి
- జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో

మిగతా 5 లో...

## దారెంట చెత్త... వాహనదారుల తంటా..!

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించని వైనం
- కంపు కొడుతున్న రహదారుల వెంట పెంట దిబ్బలు



2 లో...

## చదువుల తల్లికి అమావాస్య అవరోధమా..!



**నేలకొండపల్లి, జూన్ 13, ప్రజాజ్యోతి :** వేసవి సెలవులు ముగించుకుని విద్యార్థిని విద్యార్థులు స్కూలు బాట పట్టాల్సిన సమయం. ఇప్పటికే బ్యాక్ టు స్కూల్ అంటూ పిల్లలు అమ్మమ్మ ఇళ్ల నుండి నానమ్మ నుండి ఇంటికి చేరుకున్న వైనం ఒకపక్క తల్లిదండ్రులలో కొత్త పుస్తకాలు కొనాలి కొత్త డ్రస్సులు కొనాలి స్కూలు ఫీజులు కట్టాలి అని ఆందోళన మొదలైంది. ఇది ఇలా ఉండగా ఎక్కువ శాతం స్కూలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూన్ 15వ తేదీ ప్రారంభించాల్సిందిగా సంసిద్ధులయ్యారు అయితే ఇక్కడ ఒక చిన్న చిక్కు వచ్చి పడింది. జూన్ 15వ తేదీ అమావాస్య రావడంతో పిల్లల స్కూలుకు పంపాలా వద్దా అనే సందిగ్ధంలో తల్లిదండ్రులు పడ్డారు. పలువురు తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాలకు



మిగతా 2 లో...

## దారెంట చెత్త...వాహనదారుల తంటా.!



**నేలకొండపల్లి, జూన్ 13 ప్రజాజ్యోతి :** ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి వెంట పెంట కుప్పలు... తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం గ్రామంలో ఖమ్మం–కోదాడ రహదారి వెంట పెంట కుప్పలు కంపు కొడుతున్నాయి. ప్రయాణికులు ఆ రహదారి వెంట వచ్చే...పోయే వారు ముక్కు మూసుకుని పోవాల్సిందే. స్థానికులు కూడ అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. రోడ్డు వెంట పెంట కుప్పలను పెట్టనీయ వద్దని...నిబంధనలు ఉల్లంఘించే వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కానీ స్థానిక అధికారులకు ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారు. దీంతో రోడ్ల వెంట "పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. కొందరు ఇంటి వ్యర్థాలు. ప్లాస్టిక్ సంచులు, కుళ్లిపోయిన ఆహార పదార్థాలను రహదారి పక్కనే పడేస్తున్నారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే పెంట కుప్పలను తొలగించి కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్

(మొదటి పేజీ తరువాయి...)

ఎస్బిఐ ప్రాంతీయ మేనేజర్ వి. శ్రీనివాస రావు, సుమారు 50 మంది ఎస్బిఐ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి సిహెచ్ .ఆర్ . వి .ఫణీందర్,అలాగే అక్కడి ఇన్స్పెక్టర్, సబ్–ఇన్స్పెక్టర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో, కొత్తగా వస్తున్న సైబర్ మోసాలు, నివారణ చర్యలు, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులు,నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ 1930,అధికారిక సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ cybercrime.gov.in, మరియు ఎస్‌బిఐ టోల్–ఫ్రీ కస్టమర్ సపోర్ట్ నంబర్ 1800 1234 ద్వారా సైబర్ నేరాలను సకాలంలో రిపోర్ట్ చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు.ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించి, పాల్గొన్నవారికి మరియు సాధారణ ప్రజలకు సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది .ఇది సైబర్ భద్రతపై అవగాహనను పెంపొందించడానికి,బాధ్యతాయుతమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతులను ప్రోత్సహించడానికి, బ్యాంక్ యొక్క వినియోగదారుల రక్షణ ప్రయత్నాలను బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడింది.అప్రమత్తంగా ఉండండి – సురక్షితంగా ఉండండి. సైబర్ మోసం ప్రారంభం కాకముందే దాన్ని ఆపండి."

## చదువుల తల్లికి అమావాస్య అవరోధమా..!



(మొదటి పేజీ తరువాయి...)

ఫోన్ చేసి 15వ తేదీ అమావాస్య కదా మేము స్కూల్ కి 16 నుంచి 17 నుంచో పంపిస్తామంటూ ఇప్పటికే సమాచారం అందిస్తున్నట్లు తెలియవస్తుంది. పండితులు మాత్రం చదువుల తల్లికి అమావాస్య అవరోధం కాదు అని వాదిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ మంచి చెడులు అనేవి మనం చేసే పనిని బట్టి మన తలపెట్టిన కార్యాన్ని బట్టి ఉంటాయంటూ విశ్లేషకులు అంటున్నారు. మంచి మనసుతో చేసే ఏ పని అయినా ఇలాంటి సెంటిమెంట్లు వర్తించవని కొందరు వాదిస్తున్నారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రతి ఒక్కరికి ఒక నమ్మకం అనేది ఉంటుంది నమ్మకమే జీవితం అంటూ ముందుకు కొనసాగాల్సిందే. ప్రతి విషయం అనుభవ పూర్వకంగా ఎదురయ్యే సమస్యలను బట్టి పరిష్కారం దొరుకుతుందని అందరూ భావిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తు ఉండాలని ప్రజాజ్యోతి ప్రత్యేకంగా కోరుకుంటుంది.



# పల్లెల్లో ప్రైవేట్ విద్యాసంస్థల ...

# మాయాజాలం

- **ఫీజుల దోపిడీపై ప్రభుత్వ నిఘా, కఠిన చర్యలు**
- **రెక్కల కష్టాన్ని నమ్ముకున్న తల్లిదండ్రులకు కార్పొరేట్ 'కలల' మోసం**

**గ్రామీణ ప్రాంతాల్లో రెక్కాడితే గాని డొక్కాడని పేద, మధ్యతరగతి కుటుంబాల అమాయకత్వాన్ని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టుబడిగా మార్చుకుంటున్నాయి. పల్లెటూర్లలో ప్రభుత్వ బడుల్లో, కాలేజీల్లో చక్కగా చదువుకుంటూ, మంచి ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని విద్యా వ్యాపారులు మాయాజాలానికి తెరలేపారు. పట్టణాల్లో ఉండే రంగురంగుల ఎత్తైన బిల్డింగుల ఫొటోలు, ఏసీ రూములు, హైటెక్ వసతుల గ్రాఫిక్స్ చూపించి,పల్లెల్లో ఉండే తల్లిదండ్రులకు లేనిపోని అబద్ధపు వాగ్దానాలు చేస్తున్నారు. మీ పిల్లలు ఇక్కడ చదివితే ఐఏఎస్ అయిపోతారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చేస్తుంది" అంటూ మాయమాటలతో బ్రెయిన్ వాష్ చేస్తున్నారు.**

**● ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి**




తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో,అప్పుల ఊబిలోకి దిగుతున్న తల్లిదండ్రుల బలహీనతను ఈ విద్యాసంస్థలు దారుణంగా వాడుకుంటున్నాయి.ఫీజుల పేరిట నిలువు దోపిడీ.. చదువుల పేరుతో వ్యాపారం ఒక్కసారి అడ్మిషన్ దొరికిన తర్వాత అసలు రంగు బయటపడుతోంది.డొనేషన్లు,అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు,ఏసీ ఫీజులు,పుస్తకాలు,యూనిఫారాలు, చివరకు రవాణా (బస్సు) ఖర్చుల పేరుతో సామాన్యుడు భరించలేనంత స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, జీవోలను పక్కన బెట్టి అడ్డగోలుగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు.మంచిగా చదువుకునే పల్లెటూరి పిల్లలను తెచ్చి, కార్పొరేట్ ర్యాంకుల ఫ్యాక్టరీల్లో వేసి, మానసిక ఒత్తిడి పెంచుతున్నారు. చదువు సంస్కారం కోసం కాకుండా, కేవలం తమ విద్యాసంస్థల బ్రాండ్ వాల్యూ పెంచుకోవడానికి విద్యార్థులను వాడుకుంటున్నారు.ఫీజులు కట్టలేక సగం విద్యాసంవత్సరంలో ఇబ్బంది పడుతున్న కుటుంబాలెన్నో




నేడు పల్లెల్లో కనిపిస్తున్నాయి.ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు బహిరంగ డిమాండ్లు:

ఈ విద్యా వ్యాపార మాయాజాలాన్ని, అక్రమ వసూళ్లను అరికట్టడానికి ప్రభుత్వం, విద్యాశాఖ తక్షణమే రంగంలోకి దిగి చర్యలు తీసుకున్న విధంగా చూడాలి.

### ››› ప్రత్యేక నిఘా బృందాలు:

పల్లెటూర్లలో తిరుగుతూ అడ్మిషన్ల పేరుతో మోసపూరిత ప్రచారాలు చేస్తున్న ప్రైవేట్ కాలేజీలు, స్కూళ్ల ఏజెంట్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

### ››› ఫీజుల నియంత్రణ చట్టం:

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల జీవోలను కచ్చితంగా అమలు చేయాలి. ప్రతీ స్కూల్, కాలేజ్ నోటీస్ బోర్డుపై ఫీజుల వివరాలు బహిరంగంగా ఉంచాలి.

### ››› తనిఖీలు, సీజ్:



అనుమతులు లేకుండా నడుపుతున్న, నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. తప్పు రుజువైతే సదరు కాలేజీలను, బడులను తక్షణమే సీజ్ చేయాలి.

### ››› పల్లెల్లో అవగాహన:

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉన్న నాణ్యమైన వసతులు, ఉచిత విద్య గురించి పల్లె ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి.

### ››› తల్లిదండ్రులకు విజ్ఞప్తి..

"రంగుల ప్రపంచాన్ని చూపించే పెద్ద పెద్ద బిల్డింగులను చూసి మోసపోకండి. చదువు రావాల్సింది బిల్డింగుల నుండి కాదు, పిల్లల శ్రమ,ఉపాధ్యాయుల బోధన నుండి. కార్పొరేట్ సంస్థల మాయమాటలు నమ్మి అప్పులపాలు కావద్దు. మీ పిల్లల ప్రతిభపై నమ్మకం ఉంచండి.విద్య అనేది వ్యాపారం కాదు.. అదొక పవిత్రమైన హక్కు. విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చి, పల్లె ప్రజల రక్తాన్ని పిండుతున్న కార్పొరేట్ శక్తులపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని కొందరు విద్యావేత్తలు,మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# సత్తుపల్లి ఆర్టీసీ ప్రయాణికుల ఆరోగ్యానికి భరోసా

- డి యం లక్ష్మీనారాయణ
- ఐదేళ్లుగా కల్లూరులో దాతలతో మజ్జిగ పంపిణీ
- చైర్మన్ మోహన్ నాయక్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి ఆర్టీసీ సేవకు అభినందనలు




**కల్లూరు, జూన్ 13 ప్రజా జ్యోతి:** ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు సత్తుపల్లి ఆర్టీసీ వేసవిలో దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ మరియు ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ అభినందనీయమని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావులు కొనియాడారు. శనివారం కల్లూరు బస్టాండ్లో 65 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొని గత ఐదు సంవత్సరాలుగా కల్లూరు బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయటాన్ని ప్రశంసించారు. ఈ వేసవిలో ఏప్రిల్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేసి అందరి మనసులను గెలుచుకున్న సత్తుపల్లి డిపో అధికారులను అభినందించారు. డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇదే వరవడినీ ప్రతి సంవత్సరం కొనసాగించే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రయాణికుల ఆరోగ్య భద్రత ముఖ్యమని అన్నారు. ఎక్కడా లేనివిధంగా కల్లూరు బస్టాండులో ఓఆర్ఎస్ పాకిట్ల పంపిణీ ,మజ్జిగ పంపిణీ, మినరల్ వాటర్ ఏర్పాట్లు దాతలు సహకారంతో జరగడం సంతోషకరమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, వార్డు కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు, నాయకులు ఖమ్మంపాటి వీరాస్వామి, యాసా శ్రీకాంత్, ఆళ్లకుంట నరసింహారావు, యనుముల రాము, ధరావత్ రవి, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ యంగల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన కమల్





**సత్తుపల్లి జూన్13(ప్రజా జ్యోతి )**పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణ పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా శనివారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని,పని విషయంలో రాజీ పడవద్దు అని, క్వాలిటీగా నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. తొందరగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి అయితే ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారికి తెలియజేశారు. మున్సిపల్ ఏ ఈ సురేష్,కాంగ్రెస్ నాయకులు రాము తదితరులున్నారు.

## ప్రభుత్వ బడి ని సద్వినియోగం చేసుకోవాలి




**నేలకొండపల్లి, జూన్ 13 ప్రజా జ్యోతి :**ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బోదులబండ సర్పంచ్ కట్టెకోల నాగార్జున సూచించారు. మండలం లోని బోదులబండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుంతుల నరేందర్ ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వ బడిలో ప్రభుత్వం అందించే సౌకర్యాల గురించి వివరించారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాల లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తారని పేర్కొన్నారు. ఉచిత నోట్, పాఠ్య పుస్తకాలు, ఏక రూప వస్త్రాలు. మధ్యాహ్నం భోజనం తో పాటు కూడిన నాణ్యమైన విద్య ను అందిస్తారని తెలిపారు. ప్రవేట్ మోజు లో పడి ప్రభుత్వ విద్య ను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రభుత్వం విద్య ను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతుల నరేందర్, యువజన సంఘాల ప్రతినిధి గుండు మహేష్, గ్రామ పెద్దలు యల్లయ్య, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ను సన్మానించిన కర్నాటి



**బోనకల్, జూన్ 13(ప్రజా జ్యోతి):** మధిర నుండి ఆళ్లపాడు మీదుగా ఖమ్మం కు బస్సు నడిపేందుకు రూట్ పరిశీలనకు వచ్చిన మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ తడికమళ్ళ దేవరాజును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, టిడిపి మండల నాయకుడు బరకయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల మధిర నుండి ఖమ్మం కు ఆళ్లపాడు మీదుగా కొన్ని రోజులు నడిపారు. కల కోట రాయనపేట ఆళ్లపాడు గ్రామాల మధ్య ముమ్మరంగా కొత్త రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొద్దిరోజులపాటు బస్ రాకపోకలను నిలిపివేశారు. కాగా ఇటీవలనే మధిర డిపోకు బదిలీపై వచ్చిన దేవరాజ్ శనివారం ఆళ్లపాడు బస్సు రూట్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాయనపేటలో సర్పంచ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన కర్నాటి రామకోటేశ్వరరావును కలిశారు. దీంతో బస్సు రూట్ విషయంలో డిపో మేనేజర్ ఆయనతో చర్చించారు. బస్సు నడిపేందుకు రూట్ అనుకూలంగా ఉందని త్వరలోనే బస్సు ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ దేవరాజు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు సాధ్యమైనంత త్వరలో బస్సును పునరుద్ధరించాలని డిపో మేనేజర్ ను కోరారు.

## నూతన ఎస్సైను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు



**చింతకాని జూన్ 13ప్రజాజ్యోతి :**చింతకాని పోలీస్ స్టేషన్‌కు ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి,నరేష్ ని వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సైకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ సర్పంచ్ నాగేశ్వరావు గారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో... వందనం గ్రామ వార్డు సభ్యులు అలవాల హరీష్, లకావత్, సత్యనారాయణ,మిట్టపల్లి కొండలరావు,రామారావు, పాల్గొని నూతన ఎస్సై నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం చేయూత

- రూ. 65 వేలు ఆర్థిక సాయం



**కల్లూరు, జూన్ 13 ప్రజా జ్యోతి :** అనారోగ్యంతో మృతి చెందిన దోసపాటి సుజాత కుటుంబానికి కల్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అండగా నిలిచింది. శనివారం సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 65 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో దోసపాటి సర్వేశ్వరరావు భార్య సుజాత అనారోగ్య కారణాలతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఆర్యవైశ్య సంఘం తక్షణమే స్పందించి సభ్యుల నుంచి విరాళాలు సేకరించింది. కల్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుమర్తి మాట్లాడుతూ ఆపదలో ఉన్న స్వా సమాజ బాంధవులను ఆదుకోవడంలో కల్లూరు మండల కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు మానవతా దృక్పథంతో స్పందించి ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు దోసపాటి కృష్ణార్జునరావు, దోసపాటి శ్రీనివాసరావు, నాళ్ల శ్రీనివాసరావు, రాచమళ్ళ నాగేశ్వరరావు, పసుమర్తి రాంబాబు, సముద్రాల పుల్లారావు, మిట్టపల్లి రాఘవరావు, చారగుండ్ల సందీప్, జల్లా యశ్వంత్ మరియు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లుకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**చింతకాని జూన్ 13 ప్రజాజ్యోతి :** తిర్లపురం గ్రామస్తులు కీర్తిశేషులు బండి వెంకటేశ్వర్లు దశ దినకర్మ హాజరై అతని చిత్రపటం వద్ద పుష్ప గుచ్చాలను వేసి నివాళులు అర్పించిన మాజీ చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలస్యం బసవయ్య నాగులవంచ గ్రామ పెద్దలు సిలివేరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పకట్లపాలెంలో రెండు బోర్లు రిపేర్



**బోనకల్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రెండు బోర్ వెల్స్ రిపేర్ చేశారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఎస్.సి కాలనీలో మర్రి వీరబాబు ఇంటిదగ్గర బోర్ పంపులు గత కొంత కాలంగా మరమ్మతులు లేకపోవడంతో ఉపయోగం లేకుండా మూలన పడ్డాయి. ఈ రెండింటినీ మరమ్మతులు చేసి వాడకంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, బీ.ఆర్.ఎస్ గ్రామ నాయకుడు కాటేపల్లి చంద్రశేఖర్, సిపిఎం ఒకటవ గ్రామ శాఖ కార్యదర్శి బండి శ్రీనివాసరావు, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, కమిటీ సభ్యులు సాతెల్లి ఈశ్వరాచారి, పూజారి వజ్రాల రాధాకృష్ణ,శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, గ్రామస్తులు ఏడునూతల నేతాజీ, పుసులూరి వెంకటేశ్వర్లు,మండెపుడి మోహన్ రావు, కొర్లపాటి జోగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది బోయన సుధాకర్, కొత్తపల్లి రమేష్, షేక్ హస్సాన్ సాహెబ్, మిషన్ భగీరథ వాటర్ మెన్ అబ్బూరి ప్రసాద్, మెకానిక్ నిమ్మతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐయన్ టియు సివీఓఏల సమావేశం

- ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయిద యానంద్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గ్రామ దీపకల సమస్యలు ఐ యన్ టి యు సి ద్వారానే ప్రజా ప్రభుత్వంలో తీర్చిదిద్దుకుంటామ్ ఖమ్మం జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో వీ ఓ ఏ ల మహాసభ స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి పెద్దఎత్తున గ్రామ దీపికలు ఐ యన్ టి యు సి లో జాయిన్ అయ్యారు సమస్యలను ద్దేశించి ముఖ్య అతిథులు సత్తుపల్లి నియోజక వర్గ ఎంఎల్యే మట్ట రాగమయి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ వీ ఓ ఏ ల సమస్యలు కనీసం వేతనం ఉద్యోగ భద్రత , ఆరోగ్య భద్రతను ప్రజా ప్రభుత్వంలో కలిసి పరిష్కార దిశా గా తీసుకెళ్తామని ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క దృష్టికి , సీతక్క దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమానికి అతిథిగా వీ ఓ ఏ ల రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , ఐ యన్ టి యు సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ,రాష్ట్ర ఐ యన్ టి యు సి మహిళా నాయకురాలు పద్మ,రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు , నగర ఐ యన్ టి యు సి ఉపాధ్యక్షులు , కార్యదర్శి సిద్దల నగేష్ ,మెహరాజ్,అంగన్వాడీ జిల్లా నాయకురాలు పద్మ ,భవాని ,మెప్మా ఆర్ పి సంఘం జిల్లా అధ్యక్షురాలు అంజుం వీ ఓ ఏ ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు ,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎమ్మెల్యే



**కారేపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి:** నేడు ఆదివారం డయల్ యువర్ ఎమ్మెల్యే అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడుతుంది.సింగరేణి మండల పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు ఈ ఫోను 85209 14577 నెంబర్ కు ఫోను చేసి వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ నేరుగా తెలియపరచుకోవచ్చు ఎమ్మెల్యే ఈ సమయంలో ఫోనుకు అందుబాటులో ఉంటారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ గ్రామ సమస్యలను పరిష్కరించుకోగలరని కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.

## బాలికపై అఘాయిత్యం చేసిన నిందితున్ని శిక్షించాలి

- జిల్లా రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ



**కారేపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి:** సభ్యసమాజం తల దించుకునే రీతిలో ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష ఘటనను ఖమ్మం జిల్లా రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ తీవ్రంగా ఖండించారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారి జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసి దారుణానికి ఒడిగట్టిన నిందితుడికి నాగరిక సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడైనా, ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు తల వంచాల్సిందేనని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, మెరుగైన ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఘటనకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శికించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు జిల్లా రజక సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు సురేష్, జూపల్లి శీను, రంజిత్,, గడ్డం కోటి, వెంకటరమణ,సాయి, తుపాకుల దరువులు, సిహెచ్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను కలిసిన నాయకులు

- శాలువాతో సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ ఎంపిటీసీ ముక్కపాటి అప్పారావు
- శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరిన నాయకులు




**బోనకల్, జూన్ 13 (ప్రజా జ్యోతి ):** బోనకల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మాచినేని రవిని బోనకల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, రామాపురం మాజీ ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పోలీసు–ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరారు. నూతన ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ... చట్ట పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేస్తానని తెలిపారు.

## బైక్ గుర్తించి సమాచారం అందించిన వ్యక్తులకు తగిన పారితోషకం

- డాక్టర్ వినయ్ కుమార్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** దొంగలించబడిన రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ 450 సీసీ (నలుపు రంగు) మోటార్ సైకిల్ దొంగిలించబడింది. వాహన నంబర్: TS04D0126 నంబర్ గల బైక్ ఎక్కడైనా కనిపించినా లేదా దాని గురించి ఏదైనా సమాచారం తెలిసిన నాకు సమాచారం అందజేసిన వ్యక్తులకి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుంది.దయచేసి ఈ సందేశాన్ని మీకు తెలిసిన గ్రూపులకు స్నేహితులకు షేర్ చేయండి. సంప్రదించవలసిన సెల్ నెంబర్ డా. వినయ్ కుమార్ 9908053191

## పాటిబండ్ల నాగయ్య దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, జూన్ 13 ప్రజా జ్యోతి :** కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాటిబండ్ల సురేంద్ర తండ్రి పాటిబండ్ల నాగయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై నాగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, నాగయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని నాగయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చెన్నూరు సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మాట్లాడుతూ, పార్టీ కోసం నాగయ్య చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, చెన్నూరు గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, మాజీ ప్రజాప్రతినిధులు చిన్నా రావు, మాదల వెంకటేశ్వర్లరావు, మాదల రవి, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, పాలెపు అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మనీషా లక్ష్మి



**వైరా – ఏన్కూర్ ప్రజా జ్యోతి** ఏన్కూర్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన సోడా తిరుపతయ్య కోటమ్మ దంపతుల కుమారుడైన హరీష్ వివాహానికి శనివారం బానోతు మనీషా మదన్ లాల్ హాజరై, నూతన వధూవరులను దీవించారు. అనంతరం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే మోసాలను, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జారా సాంబయ్య, మాజీ సర్పంచ్ భూక్య విజయ కుమారి, మల్లెంపాటి మాధవరావు, ఈశ్వర్ నాయక్, కోటేశ్వరరావు, నరసరావు, పుల్లయ్య, నరేష్, వినోద్, గణేష్, భానుమతి, భూక్య శివ నరసరావు సోను వీరబాబు, బాలకృష్ణ, పూనం గోపాల్ , పుల్లయ్య, ముత్తయ్య, కిషోర్, బండ్ల కృష్ణ, నరసరావు, దావీదు, గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రీజినల్ మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మధిర నూతన డిపో మేనేజర్ టి. దేవరాజు



**మధిర ప్రజా జ్యోతి** నూతన డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి. దేవరాజు ఖమ్మం రీజినల్ మేనేజర్ శ్రీ సరిరామ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ గారు దేవరాజు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మధిర డిపోను అన్ని విభాగాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, ఆదాయ వృద్ధి, సమయపాలన, భద్రతా ప్రమాణాల పరిరక్షణకు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.అలాగే సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మధిర డిపోను రాష్ట్రంలోనే ఆదర్శ డిపోగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.దీనికి స్పందించిన దేవరాజు రీజినల్ మేనేజర్ సూచనలు, సలహాలను పాటిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

(మొదటి పేజీ తరువాయి...)

జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్ లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్ర స్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు.ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్వోకు ఫారం అందించాలని కోరారు.ఇంటి పేర్లు, తండ్రి–కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా,వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు.అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా,జీవించి ఉన్నారా,మరణించారా,శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు.ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్ వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాసరలో సీటు మడుపల్లి విద్యార్థిని శ్రీ లక్ష్మి



**మధిర ప్రజా జ్యోతి** మడుపల్లి గ్రామానికి చెందిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తల్లపురెడ్డి శ్రీ లక్ష్మి అద్భుత ప్రతిభ కనబరిచి పదవ తరగతిలో 548/600 మార్కులతో ప్రతిష్టాత్మక ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించింది. శుక్రవారం విడుదలైన ట్రిబుల్ ఐటీ బాసర రెండవ ప్రవేశ జాబితాలో శ్రీ లక్ష్మి సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు అధికారికంగా తెలిపారు. గ్రామీణ ప్రాంత పాఠశాల నుండి ఈ స్థాయి గుర్తింపు రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**ఘనంగా అభినందనలు:** ట్రిబుల్ ఐటీలో సీటు సాధించటం తో పాటు, జిల్లాస్థాయి కబడ్డీ , ఖో ఖో ఆటల పోటీలతోపాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొని పాఠశాల కీర్తిని దశదిశలా చాటిన తల్లపురెడ్డి శ్రీ లక్ష్మిని పలువురు ప్రముఖులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి, వార్డ్ కౌన్సిలర్లు వేమిరెడ్డి లక్ష్మి తులసి, పిల్లి సునీత, శీలం నాగిరెడ్డి, మరియు హెచ్ఎం తోట నరసింహారావు విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీ బూసా కోటేశ్వరరావు, జ్ఞానేశ్వరాచారి, కంచిపోగు ఆదాం, పైడిపల్లి కిషోర్, జ్యోతిర్మయి, సంధ్యా లక్ష్మి, శైలజ, శ్రీదేవి, బి.వి.బి.ఎన్.ఎమ్. శర్మ, రామచంద్ర రావు, కృష్ణమూర్తి, సాములు, మంద మాధవ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సి.వి.ఆర్ ట్రస్ట్ అధినేత శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావు, తోటమాల ఇప్రాయిమ్ (రైల్వే కాంట్రాక్టర్), పిల్లి మోజస్, మరియు విద్యార్థిని బంధుమిత్రులు శ్రీ లక్ష్మి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## దొడ్డా వెంకటేశ్వరరావుని పరామర్శించిన మువ్వ



**సత్తుపల్లి జూన్13(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన దొడ్డా వెంకటేశ్వరావు ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. ఆయన ఆరోగ్య విషయం తెలుసుకున్న,తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై పరిశీలించారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు.ఆయన వెంట సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్,దొడ్డా కిషోర్,కాంగ్రెస్ నాయకులు,పొంగులేటి అభిమానులు ఉన్నారు.

## జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి




**సత్తుపల్లి జూన్13(ప్రజా జ్యోతి)** వ్యవసాయ కుటుంబంలో జన్మించి, ఉపాధ్యాయునిగా కవిగా భిన్న రంగాలలో కృషిచేసిన జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు ఎస్.కేశవరెడ్డి అన్నారు. శనివారం సత్తుపల్లి లో జి.వి.రమణ నిర్వహణలో జరిగిన సంతాప సమావేశంలో తొలుత లక్ష్మీనారాయణ మృతి పట్ల నివాళి ఘటించి, మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పలువురు లక్ష్మీ నారా యణతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను నిర్వర్తించి ఉద్యోగ విరమణ అనంతరం,సాహిత్యం పట్ల ఆకర్షితుడై పలు పుస్తకాలు రచించి,ప్రచురించారని అన్నారు. కవిగా సామాజిక బాధ్యతను సైతం స్వీకరించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని ఆయన గురించి పేర్కొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ఏ.యస్.ప్రకాశరావు,జి.కృష్ణయ్య, చెన్నారెడ్డి, సాంబశివరెడ్డి,చల్లగుళ్ల అప్పారావు, బూరుగు దాసు,నల్లంటి నర్సయ్య, జి.వి.రమణ,మధుసూదన రాజు, రామిశెట్టి సుబ్బారావు,సుందరయ్య,సాధు యోగానంద్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియచేసారు.

## నిబంధనలకు విరుద్ధంగా రాళ్ల రవాణా

- **అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?...**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండల రహదారులపై గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న టిప్పర్లు నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. పైన ఫోటోలో కనిపిస్తున్నట్లుగా టిప్పర్‌లో భారీ గ్రానైట్ బండలను సామర్థ్యానికి మించి లోడ్ చేయడంతో వాహనం వెనుక భాగం పూర్తిగా నిండిపోయి ఉంది. ప్రయాణ సమయంలో ఈ రాళ్లు జారి పడే ప్రమాదం ఉండటంతో ఇతర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ఓవర్‌లోడ్ వాహనాల కారణంగా రోడ్లు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత రవాణా, గనుల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చింతకాని నూతన ఎస్సైను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ నాయకులు




**చింతకాని, జూన్ 13 ప్రజాజ్యోతి :** చింతకాని ఎస్సైగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జి నరేష్ ను మండల బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై ని శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మండలం ప్రధాన కార్యదర్శులు ఇమ్మడి సత్యనారాయణ గోదా మంగయ్య సీనియర్ నాయకులు అనగాని రామారావు కోరిపల్లి శీను కొండ వెంకన్న వలను కొండ నరసింహారావు వేముల ఎల్లయ్య బుర్ర శ్రీనివాస్ రావు బక్క సత్యమూర్తి బిజెవైఎం నాయకులు సత్తెనపల్లి గోపి ముంతా సిద్ధార్థ చింతాల నరేష్ చిర్రా నాగరాజు చింతల తాతారావు చింతల కృష్ణ మండల నాయకులు పాల్గొన్నారు